ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 27 జనవరి , 2026 | పేజీలు : 07

## రైతు పొలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/నూతన్‌కల్:** మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మారెడడి రాజబహదూర్‌రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను రైతుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి రైతులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. జై జవాన్, జై కిసాన్ అంటూ నినాదాలను ఇచ్చి బోర్డర్‌లో సైనికులు, మన యావత్ భారతదేశాన్ని కాపాడాటానికి అహర్నిశలు ఎలా శ్రమిస్తున్నారో, దేశంలోని ప్రజలందరికి తిండి పెట్టడానికి రైతులు అంతే శ్రమ పడుతున్నారని అన్నారు. రైతులు పాల్గొన్నారు.



## ‘ప్రజాపక్షం’ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/వలిగొండ** :ప్రజా సమస్యలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ ప్రజాపక్షం పత్రిక విశ్వసనీయతను చాటుకుంటుందని బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ అన్నారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలో ప్రజాపక్షం క్యాలెండర్‌ను బిజెపి మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా ప్రతిబింబిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న ప్రజాపక్షం వలిగొండ రిపోర్టర్ బొడిగె సుదర్శన్ గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ బిజెపి మండల అధ్యక్షుడు బొళ్ల సుదర్శన్, బచ్చు శ్రీనివాస్, రేగూరి అమర్, పాతకోట నరేష్, మైసొల్ల రామనర్సు,బుంగమట్ల మహేష్, అప్పిశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

## లంచం తీసుకున్నట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నేను గడిచిన రెండేండ్లలో ఎక్కడైనా ఎప్పుడైనా లంచం తీసుకున్నట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కాదని సామాజిక సేవతోనే ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రజల ఆశీర్వాదంతో గెలిచానని, హైద్రాబాద్‌లో ఉండి రాజకీయం చేయట్లేదనని, తాను గెలిచిన రెండేండ్లలో మిర్యాలగూడను వదిలిపెట్టకుండా ఇక్కడే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని అన్నారు. తాను ఏ కులానికి వ్యతిరేకం కాదని ప్రభుత్వం ఎన్నికల్లో రిజర్వేషన్లలో రొటేషన్ పద్దతి తీసుకురావడం మెజారిటీగా ఉన్న జనరల్ కేటగిరి వాళ్లు ఉన్న చోట కొంత అన్యాయం జరిగిన మాట వాస్తవమేనని, ఇది రాష్ట్ర వ్యాప్తంగా రొటేషన్ సిస్టం ప్రక్రియలో జరిగిందన్నారు. తాను పరిగణలోకి తీసుకోని ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో న్యాయం జరిగేలా చొరవ తీసుకుంటానన్నారు. గత పాలనలో ప్రభుత్వం ఆర్థిక సంక్షోభానికి కారణమైనప్పటికీ ఇప్పటి ప్రభుత్వం ఈ రెండేండ్లలో ప్రభుత్వాన్ని సక్రమంగా గాడిలో పెట్టే దశలోనే పని చేస్తూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో టెంకాయ కొట్టి చేతులు దులుపుకున్నారే తప్పా ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. త్వరలో రూ.5కే అన్నపూర్ణ అభయ హస్తం పథకం కింద రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో పేదవారికి భోజనం అందిస్తామన్నారు. అనంతరం గత సంవత్సరం ప్రమాదంలో మృతి చెందిన పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త భగవాన్‌నాయక్ కుటుంబానికి గతంలో రూ.2లక్షల ఆర్థిక షహాయం అందించగా సోమవారం 75గజాల స్థలం పత్రాన్ని బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డీఈ వెంకన్న, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సామాన్యులకు స్వాతంత్ర ఫలాలను అందించడమే లక్ష్యం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం /యాదగిరిగుట్ట :** దేశ స్వాతంత్ర్య ఫలాలను సామాన్యులకు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన పలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తొలుత పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. అనంతరం యాదగిరిగుట్ట బస్ స్టాండ్ వద్దకు చేరుకొని, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెండాను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం శ్రమిస్తూ ప్రజలకు సేవలందించే ఆటో కార్మికులతో కలిసి ఈ సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, టౌన్ ప్రెసిడెంట్ బంధారపు బిక్షపతి , గుండ్లపల్లి భరత్, ముక్కెర్ల మల్లేష్, గుండు నరసింహ, ముక్కెర్ల వెంకటేష్, కరణ్, రాజేష్, బిక్షపతి, కార్యకర్తలు , ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బిసిలకు అధిక నిధులు కేటాయించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 28 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున బీసీలకు అధిక నిధులు కేటాయించాలని కోరుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ప్రధాన మంత్రి నరేంద్రమోడికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల బడ్జెట్‌లో ఓబీసీలకు భిక్షమేసినట్లు అరకొర నిధులు కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో కోట్ల రూపాయలు ఓబీసీల దగ్గర వసూలు చేస్తూ పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేత్తలకు అనిల్ అంబాని, అదాని వంటి కార్పోరేట్లకు మా సొమ్ము అంతా దోచిపెడుతున్నారని అన్నారు. ఓబీసీ ప్రధానమంత్రిగా ఉన్న ఓబీసీలకు ఒరిగిందేమి లేదన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావుయాదవ్, ఎర్రబెల్లి దుర్గయ్య, లక్ష్మణ్, వర్షిత్, చరణ్, హేమంత్, జస్వంత్, శివ, మణి, సాయి, పవన్, శివకుమార్, సాయిపవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.












## ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం నల్లగొండ పట్టణంలోని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన గణతంత్ర వేడుకలకు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా ఎస్పి తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాల్లో విద్యార్థిని,విద్యార్థులు పలు పలు దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు మెమొంటోలిచ్చి అభినందించారు.



## ఏఐకేఎంఎస్ బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా కోశాధికారి గజ్జి రవి,బీఎంఎస్ జిల్లా కన్వీనర్ చెట్టు పెల్లి కాశీరాం, బీసీపీ జిల్లా నాయకుడు బొల్లికొండ లింగయ్య,ఐఎఫ్ టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి శంకర్,పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకునికి జిల్లాస్థాయి పురస్కారం



**ప్రజాపక్షం/రామన్నపేట :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావుకు జిల్లాస్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రధానం చేశారు. కళాశాలలో దోస్త్ కోఆర్డినేటర్గా రూసా కోఆర్డినేటర్గా, యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్గా, ఎన్‌సిసి కేర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న వెంకటేశ్వరరావును జిల్లా స్థాయి పురస్కారం పొందిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం అభినందించారు.

## టీవీ బహుకరణ



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఆన్ లైన్ తరగతులు వినడం కోసం గ్రామ బిఆర్ఎస్ యువ నాయకుడు ఎడ్ల నరేందర్ రెడ్డి రూ.30 వేల విలువైన టీవీని గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి చేతుల మీదుగా బహూకరించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి రాధా శ్రీనివాస్, ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కు మార్, వార్డు సభ్యులు, గ్రామప్రజలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో నాగు ప్రభాకర్ మృతి చెందారు. గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్, మృతదేహానికి పూలమాలవేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ రూ.5000 ఆర్థికసహాయం అందించారు. వీరితోపాటు సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సామాజిక న్యాయానికి సమాజంతో కలిసి జీవిస్తూ ప్రభావం చూపే పత్రం రాజ్యాంగ పీఠిక స్ఫూర్తి అమలులోకి వచ్చినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం,సమానత్వం సాధ్యమవుతాయని పీపుల్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపక అధ్యక్షులు దర్శనం నరసింహ అన్నారు.సోమవారం పట్టణంలోని శివాజీ నగర్‌లో పీపుల్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పీఠిక స్ఫూర్తిని అమలు చేయాలని కులహింసలు,పరువు హత్యలకు ప్రత్యేక చట్టం తేవాలని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రిపబ్లిక్ డే సందర్భంగా పీపుల్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిన్ దేశ ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన మూల సూత్రాలను మరొక్కసారి గుర్తు చేస్తోందన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ సట్టు నగేష్,జాయింట్ సెక్రటరీ సంకటి యాదగిరి,సభ్యులు ఎర్ర శివకుమార్,మైనం జీవన్ కుమార్,ప్రజా సంఘాల నాయకులు కట్టెల శివకుమార్,జగన్,మాగే,దున్నలింగ స్వామి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ సైదిరెడ్డి తండ్రి మృతి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి తండ్రి మందడి సదాశివరెడ్డి మరణించడంతో మర్రిగూడ బైపాస్ లోని వారిని నివాసంలో పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్,జడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్య వచనాలు చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని చేశారు.ఈ సాయంత్రం జరిగిన వారి అంతిమయాత్రలో అంతిమయాత్రలో నల్లగొండ బిఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి,మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,ఎనుముల రాకేష్ రెడ్డి తోపాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి,రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్,చీరా పంకజ్ యాదవ్,మాలే శరణ్య రెడ్డి,రేగట్టె మల్లికార్జున రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్,సిపిఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,సిపిఐ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, భువనగిరి దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కళ్యాణం





**ప్రజాపక్షం/హాలియా:** శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.హాలియాలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణం సోమవారం వేద బ్రాహ్మణుల చేత కన్నుల పండువగా జరిగింది . ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పట్టణ దాతలు,భక్తులు,పట్టణ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మహిళామణులు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి,దేవస్థాన అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, ఉపాధ్యక్షులు బంధిలి పెద్ద సైదులు,గౌరవ అధ్యక్షులు పిల్లి తిరుపతయ్య, అంకి శెట్టి రమేష్,గద్దె నాగరాజు,గోపిశెట్టి సైదులు, చల్ల మట్టారెడ్డి, సభావత్ పాండు పాండు నాయక్,నామని సుధాకర్,కర్నే రమణారెడ్డి,కొమ్మనబోయిన చంద్రశేఖర్,గడ్డం రామయ్య, పుట్ట శ్రీనివాస్,సుంకరి హనుమంతరావు,సముద్రాల శ్రీనివాస్, ఆతులూరి పాపారావు,తన్నీరు పుల్లయ్య,గడ్డం మహేష్, బొమ్మపాళ్ల కోటేష్,బొమ్మపాల చందు, సురభి కృష్ణయ్య,వెంకన్న,దాతలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఆర్‌డిఓగా రమణారెడ్డి



**ప్రజాపక్షం/దేవరకొండ;** విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ, ప్రజలందరి ఆదరాభిమానాలను పొందుతూ వృత్తినే దైవంగా భావిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందిస్తూ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పి శరత్ చంద్రపవార్, జేసి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఆర్డిఓ అవార్డు స్వీకరించారు. దేవరకొండ ఆర్డిఓ రమాణారెడ్డి విధి నిర్వహణలో రమణారెడ్డి నియోజకవర్గంలో తనదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అయ్యుబ్ , మండల తహశీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు ఆర్డిఓ రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ తహశీల్దార్‌గా శ్రీనివాస్‌గౌడ్

**ప్రజాపక్షం/డిండి;** జిల్లా స్థాయి ఉత్తమ తహశీల్దార్‌గా డిండి మండల తహశీల్దార్ (ఎఫ్ఏసి) హన్మంత్ శ్రీనివాస్‌గౌడ్ ఎంపికయ్యారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ తహశీల్దార్‌గా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పి శరత్ చంద్రపవార్‌ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ కు మండల ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయాల పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ జెండాకు అవమానం



**ప్రజాపక్షం/మునుగోడు :** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం అన్ని శాఖల అధికారులు విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు కుల సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు.కానీ దానికి విరుద్ధంగా ఆర్అండ్‌బి డిఈ ఈ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన జాతీయ జెండాను డిఈ శరత్ చంద్ర ఆవిష్కరించిన కొద్దిసేపటికి సగానికి కింది భాగంలో జారి పోవడంతో సరి చేయకూండ జాతీయ జెండాను నిర్లక్ష్యంగా వదిలివేయడంతో తప్పుపడుతూ జాతీయ జెండాను అవమానించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గాలయ్యకు ఉత్తమ అవార్డు



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కే.గాలయ్యకు ఉత్తమ ఉద్యోగ అవార్డును సోమవారం అందుకున్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించి, ప్రజల మన్ననలు పొందిన ఉద్యోగులకు ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం ఆనవాయితీ వస్తుంది. అయితే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా గాలయ్య ఉత్తమ ఉద్యోగ అవార్డును అందుకున్నారు. దీంతో తహసిల్దార్ లాల్ బహదూర్, నాయబ్ తహశీల్దార్ శైలజ, ఆర్ఐ శోభ, రెవిన్యూ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, జర్నలిస్టులతో పాటు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ్ దంపతులను విమర్శించే అర్హత మల్లయ్యయాదవ్‌కు లేదు

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని భేషరతుగా క్షమపణ చెప్పాలని కమ్యూనిస్టు పార్టీ కోదాడ మండల సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు అన్నారు. సోమవారం అల్వాలపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం సేవలందించిన ఉత్తమ్‌పై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు రాజకీయాలలో సరికావన్నారు. అభివృద్ధి తమ శ్వాసగా వందలకోట్ల రూపాయల నిధులతో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్న వారిపై ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల మరియమ్మ, గోసు వాణి, గోపి, గోసు వసంత, నాగరాజు, సిపిఐ నాయకులు గొట్టిముక్కలు కోటినారాయణ, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహకం

**ప్రజాపక్షం/పెన్‌పహడ్:** మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలోని యరెడ్ల మట్టారెడ్డి సతీమణి కవిత జ్ఞాపకార్థం స్థానిక మోడల్ స్కూల్‌లో అనాజీపురం పాఠశాల పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పదివేల రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రిన్సిపాల్ కోడి లింగయ్య ద్వారా సోమవారం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగయ్య, ఉప సర్పంచ్ చెన్ను స్వప్న భరత్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ప్రజాపక్షం/నకిరేకల్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని సోమవారం నకిరేకల్ మండలోని వివిధ గ్రామాల్లో,పట్టణంలో వాడ వాడన అధికారికంగా జాతీయ పండుగను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,అధికారులు,స్థానికుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు.నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో,మున్సిపాలిటీ కార్యాలయం,ప్రభుత్వ ఆసుపత్రి,మండల పరిషత్, తహశీల్దార్,ఐసిడిఎస్,పోలీస్ స్టేషన్,వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాను గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాగులవంచవెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునుగోడు :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మునుగోడు తాహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తాహసిల్దార్ నేలపట్ల నరేష్,ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి యుగేందర్,మండలలోని 28 గ్రామ పంచాయతీలలో ఆగ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల కార్యాలయాలలో, యువజన సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.





**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ శర్మ,తహసీల్దార్ దేవాసింగ్,ఎస్ఐ లింగారెడ్డి,స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్,పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి,హెచ్ఎం అజయ్ కుమార్,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్,ఎంపీడీవో కార్యాలయంలో సిజి మున్నయ్య,ప్రభుత్వ ఆసుపత్రిలో











డాక్టర్ శంకర్ నాయక్,ఎంఈఓ కార్యాలయంలో బిట్టు శ్రీనివాస్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో సహస్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కృష్ణారెడ్డి జాతీయ జెండాలను ఎగరవేశారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం నల్లగొండలోని పలు ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వతంత్ర సమరయోధులకు పుష్పాంజలి ఘటించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,జెడ్పి కార్యాలయంలో కలెక్టర్ బి చంద్రశేఖర్,పోలీస్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ జాతీయ జెండా ఎగురవేశారు.అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శరత్‌చంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు.శివాజీ నగర్ లోగల టిటిడి కళ్యాణ మండపం వద్ద జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పునకైలాస్ నేత జాతీయ జెండాను ఎగరవేశారు.

భారత రాజ్యాంగం చాలా గొప్పదని ఆ ఫలాలు అందరికీ అందాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి,వంగాల శ్రీనివాసరెడ్డి అన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రెస్ క్లబ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో కోశాధికారి గుండాల యాదగిరి,సంయుక్త కార్యదర్శి ఎండి సయ్యద్, జర్నలిస్టులు,ప్రెస్ క్లబ్ బాధ్యులు సుధాకర్,తెల్గమల్ల దశరథ,ఉయ్యాల లింగయ్య,డిఎస్ యాదవ్ ,కారింగు శ్రీను, దోటి శ్రీనివాస్,మదన చారి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/త్రిపురారం :** మండల కేంద్రంలోని 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ గాజుల ప్రమీల,ఎంపీడీవో విజయ్ కుమారి,ఎస్ఐ నరేష్,డాక్టర్ సంజయ్ కుమార్,



పశువైద్యాధికారి నాగేందర్,మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం వాడవాడల్లో జాతీయ జెండా రెపరెపలాడింది.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పుట్టల మధు జండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండె బోయిన మల్లయ్య,వార్డు మెంబర్లు బొంగర్ల సునంద వినోద్, మాతంగి సుధీర్,మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుబ్బాక గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకంతో భారీ తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది. 100 మీటర్ల పొడవు గల జాతీయ పతాకాన్ని విద్యార్థులు, యువకులు, గ్రామ ప్రజలు పట్టుకొని ప్రధాన రోడ్డు వెంట ప్రదర్శనగా వెళ్లి వార్డుల వెంట జాతీయ పతాకాల ఆవిష్కరణ చేశారు. భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో గ్రామ సర్పంచ్ నరసింహ, ఉప సర్పంచ్ గుండాల రమేష్, యూత్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ వద్దఎంపీడీవో ప్రమోద్ కుమార్, జాతీయ జెండాను ఎగురవేశారు. భగత్ సింగ్ విగ్రహాల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సింగపంగ మల్లయ్యలు జెండా ఎగురవేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సీనియర్ అసిస్టెంట్ జానయ్య, ఆర్ఐ పాండు, జబ్బెరుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి:** 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురష్కరించుకుని మండల కేంద్రంలోని, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

**ప్రజాపక్షం/మోతె:** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్



కార్యాలయంలో తహసిల్దార్ వెంకన్న, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో ఆంజనేయులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి.అజయ్‌కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవాని జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను చింతలపాలెం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వాణిజ్య, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్య కార్యాలయంలో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మి, సర్పంచ్‌లు, మాజీ ఎంపిపిలు, ఉప సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని మండల తహశీల్దార్ శ్రీధర్‌బాబుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరికృష్ణ, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో చంఢీరాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తేజం రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. ప్రవీణ్‌కుమార్, పశువైద్యాశాఖ కార్యాలయంలో డా. యాకుబ్, సబ్ స్టేషన్‌లో నర్సింహులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఐలయ్య, రాజకీయ పార్టీల కార్యాలయాలలో నాయకులు, ఉపాధి హామీ భవనంలో, మహిళా సమాఖ్య కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంఈవో అగ్గిరాములు, ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, రాము, విజయలక్ష్మి, ఉప సర్పంచ్ సాయిప్రసాద్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మునావర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి పేదవాడికి అందాలి









**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్‌లో ప్రభుత్వ, ప్రైవేట కార్యాలయాలు, సంస్థల్లో ఆదివారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోర్టు సముదాయంలో ఐదవ అదనపు జిల్లా అదనపు జడ్జి కెవి.చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్‌తేజ్, పోలీస్ సబ్ డివిజన్‌లో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, విద్యుత్ డివిజన్ ఎం.శ్రీనివాసచారి, వైద్యారోగ్య కార్యాలయంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో కేస రవి, తహసీల్దార్ కార్యాలయంలో పి.శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషగిరిశర్మ, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ జి.శ్రీనివాస్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో మమత, కేఎన్‌ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, బీజేపీ కార్యాలయంలో సాధినేని శ్రీనివాస్‌రావు, సీపీఐ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్ ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్నారు. దేశ రాజధానికి చెందిన గోల్డెన్ ట్రీ సంస్థ రిపబ్లిక్ డే సందర్భంగా పలు విభాగాల్లో పతకాలను అందచేయగా సోషల్ వర్క్ విభాగంలో హన్యానాయక్ గోల్డ్ కప్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో అనాథలకు ఆశ్రయమిస్తూనే యాచకులు, వృద్ధులు, వికలాంగులకు సేవలు అందిస్తున్నామన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలలో అధికారులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్,





గాంధీజీల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, చుండూరు వెంకటేశ్వర్లు, హెల్త్ ఆఫీసర్ డా. ఉషారాణి, పిఏసిఎస్ సిఈవో పల్లా తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవరకొండ ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/డిండి;** భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి పేదవాడికి చేరాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిండిలోని సిపిఐ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సినియర్ నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, మండల సహాయ కార్యదర్శి శైలేష్, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, నవీన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఎస్డి వెంకన్న, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ బాలకృష్ణ మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు.



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** 7వ గణతంత్ర దినోత్సవ వేడుకలను భువనగిరిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తీజాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుదీర్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి :** బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనస



భ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, మాజీ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలకేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరిరావు, పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐ, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శంకరయ్య, వివిధ రాజకీయ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల వ్యాప్తంగా ప్రజలు 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తి ఉప్పొంగేలా ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాపక్షం/నిడమనూరు:** నిడమనూరు మండల కేంద్రంలోనూ మండల పరిధి అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలో అలరించారు, విద్యార్థులు అమరవీరులకు జోహార్లు తెలుపుతూ వీధులలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**గణతంత్ర దినోత్సవం వేడుకలను చర్లపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలోఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్ర వాణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ప్రజాస్వామ్య పరిరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ ప్రతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు వంటపాక యాదగిరి,చింతమల్ల గిరి,పెరిక సంపత్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలను స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అనిల్ కుమార్, పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ వీరశేఖర్,ఎంపీడీవో ఆఫీస్‌లో ఇంచార్జ్ ఎంపీడీవో బిక్షం రాజు, మహిళా సమైఖ్య ఆఫీస్ నందు ఏపిఎం రాజేశ్వరి గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ పగడాల పున్నమ్మ,సైదులు యాదవ్ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలో మత్తుపదార్థాల నివారణకై ఏవియం.హైస్కూల్ విద్యార్థులు సే నో టు డ్రగ్స్‌నినాదాలతో ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవియం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణతో జీవితంలోఉన్నతశిఖరాలను అధిరోహించాలని సూచించారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సర్పంచులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి :** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరిలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మానేపల్లి గోపికృష్ణ, మురళికృష్ణ, రఘు, సాయిబాబా, నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి, టంటం లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసిలో పంజాల రామాంజనేయులు గౌడ్, నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :**మోటకొండూరు మండల కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.





## సిసిగా ప్రశంసా పత్రం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** డిఆర్ డిఏ ఐకెపి మోత్కూర్‌లో సిసి(కమ్యూనిటీ కోఆర్డినేటర్)గా విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రానికి చెందిన లోడి భాస్కర్ రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా ఉత్తమ సిసిగా ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,డిఆర్ డిఏ పిడి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా పలు వురు అభినందనలు తెలిపారు.

## బాధ్యతలు ముఖ్యం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** గణతంత్రం అంటే కేవలం హక్కులే కాదని, ప్రతి పౌరుడికి బాధ్యత కూడా ముఖ్యమని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామం లోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగా యి. విజ్ఞాన్స్ కళాతోరణం ప్రాంగణంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. వేడుకల్లో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ ప్రతిభ



**ప్రజాపక్షం/చింతలపాలెం:** చింతలపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అధికా రిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.భూపాల్‌రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజ స్‌నందలాల్ పవార్ చేతుల మీదుగా భూపాల్‌రెడ్డి ప్రశంసపత్రం స్వీకరించారు. చింతలపాలెం మం డల అభివృద్ధి అధికారి, కార్యాలయ సిబ్బంది అభినందన లతో శుభకాంక్షలు తెలిపారు.

## భక్త మార్కండేయ బ్రహ్మోత్సవాల్లో కైలాష్ నేత

**ప్రజాపక్షం/మునుగోడు :** మండల కేంద్రంలో భక్త మార్కండేయ ద్వితీయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వ హించారు.ఈ బ్రహ్మోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత హాజరై భక్త మార్కండే యకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహిం చారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కైలాస్ నేత దంపతులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తు లకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# లోడి భాస్కర్కు 'జిల్లా ఉత్తమ సిసి' పురస్కారం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో కమ్యూనిటీ కోఆర్డినేటర్గా విశేష సేవలు అందిస్తున్న లోడి భాస్కర్ను జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు వరించింది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన జిల్లా ఉత్తమ సిసిగా ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడు కల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ మరియు డిఆర్ డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదుగా భాస్కర్ ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మోత్కూర్ మండ లంలో ఐకెపి పథకాల అమలులో, స్వయం సహా యక సంఘాల బలోపేతంలో ఆయన చూపిన చొర వను అధికారులు ఈ సందర్భంగా అభినందించారు. విధి నిర్వహణలో నిరంతరం శ్రమిస్తూ, ప్రభుత్వ ఫలాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో భాస్కర్



కృషి అభినందనీయమని జిల్లా యంత్రాంగం కొని యాడింది. మండల కేంద్రానికి చెందిన భాస్కర్కు జిల్లా స్థాయి గుర్తింపు రావడం పట్ల స్థానిక నాయ కులు, తోటి సిసిలు , గ్రామ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.

# బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే గ్యాస్ ఏజెన్సీ తీసుకువస్తాం



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ లోని ప్రజలు గ్యాస్ ఏజెన్సీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చండూరు మున్సిపాలిటీ ప్రజలు గ్యాస్ ఇబ్బందులు తొలగాలంటే మున్సిపాలి టీలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.బిజెపి అభ్యర్థులను గెలి పిస్తే చండూర్ మున్సిపాలిటీకి గ్యాస్ ఏజెన్సీని తీసు కొచ్చే బాధ్యత తనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర ఇంచార్జ్ ధనంజయ,జిల్లా కన్వీనర్ బొబ్బిలి మనోహర్ రెడ్డి,కో కన్వీనర్ తడక మల్ల శ్రీధర్,రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి కోమటి వీరేశం,మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పందుల సత్యం గౌడ్,కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,బోడ ఆంజ నేయులు, రావిరాల శ్రీను,పేర్ల గణేష్,ఇరిగి ఆంజనే యులు,బిజిలి యాదయ్య,బూతురాజ్ స్వామి,సోమ శంకర్,కోమటి ఓంకారం,చనగోని శేఖర్‌లు ఉన్నారు.

## పుడమి తల్లికి ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక ప్రభుత్వ కేఎ న్ఎం డిగ్రీ కళాశాలలో పుడమి తల్లికి ప్రతిజ్ఞ అనేక కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కడ్తాల్, కమీషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైద్రాబాద్ వారి మధ్య జరిగిన అవగాహన ఒప్పందం మేరకు కమీష నర్ ఆదేశాల మేరకు కళాశాలలోని అతి ప్రాచీనమైన రావిచెట్టును తల్లి చెట్టుగా గుర్తించి పుడమి తల్లికి ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాలలో గాని తమ ఇంటి వద్దగాని ప్లాస్టిక్ వాడకుండా ఉండి ప్లాస్టిక్ వాడకుండా ఉండి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి తమవంతు కృషిని చేస్తామని



తెలిపారు. మొక్కలను పెంచి పచ్చదనాన్ని వ్యాపింప చేసి పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడి పుడమి తల్లి రుణాన్ని తీర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ మలిగిరెడ్డి భీమార్జున రెడ్డి, గ్రీనరి నోడల్ అధికారి నాగరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 40వేల వాటర్ ప్లాంట్‌ను పాఠశాలకు బహుకరణ



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** కోదాడ మండలంలోని రెడ్లకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపెద్దలు చిత్తలూరి కోటేశ్వరరావు వారి తండ్రి మాజీ సర్పంచ్ చిత్తలూరి వెంకయ్య జ్ఞాపకార్థం సుమారు 40వేల రూపాయల విలువ చేసే వాటర్ ప్లాంట్‌ను పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీగల నరే ష్, గ్రామ ఉప సర్పంచ్ మల్లెల ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, పెద్దలు గంగవరపు లక్ష్మణ్ రావు, కునుకుంట్ల రవి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, రవిచందర్‌ర, రవీందర్‌రెడ్డి, జబ్బా ర్, బుల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాణాలు నిలిపిన పోలీస్‌కు పురస్కారం

**ప్రజాపక్షం/మోతె:** వరదల్లో కొట్టుకుపోతున్న వ్యక్తిని ప్రాణాలతో కాపాడటంతో పోలీస్‌కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి ఉత్తమ సేవకుడిగా గుర్తించి 77 గణ తంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారం అందిం చారు. మోతె మండల కేంద్రానికి చెందిన గురిజాల స్టాలిన్ యాదాద్రి, భువనగిరి జిల్లాలోని భువనగిరి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నసమయంలో ఆకాల వర్షాలతో వరదలు రావడంతో వరదల్లో కొట్టుకుని పోతున్న వ్యక్తిని సమ యస్ఫూర్తితో కాపాడటంతో పాటు జిల్లా కలెక్టర్



హన్మంతరావు, ఎస్పి ఆకాంక్షయాదవ్‌లు స్టాలిన్‌కు ప్రశంసపత్రం అందించి అభినందించారు.

## నరసయ్యకు అతి ఉత్కృష్ట అవార్డు



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల నరసయ్య ఆర్ఐ కొండాపూర్ ఇటీ వల కేంద్ర ప్రభుత్వం విడు దల చేసిన అతి ఉత్కృష్ట అవార్డు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమాండెంట్ ఎం రామకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం కమాండెంట్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ నోముల నరసయ్య సేవలు చాలా ప్రశంసనీయమైన మని, ఇతరులకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించినారు. ఆయన కృషి అంకిత భావం పట్టుదలతో పని చేశారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు సిబ్బంది పాల్గొని అభినం దించినారు.

## న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ



**ప్రజాపక్షం/బీబీనగర్ :** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని అంగన్వాడి సెంటర్లకు వచ్చే గర్భిణీ స్త్రీలకు మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ వారి ఆర్థిక సహాయంతో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ డ్రైఫ్రూట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్లనే పుట్టబోయే బిడ్డ బలంగా ఉంటారని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట కిషన్ రావు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఇచ్చే జీతాన్ని పాఠశాలకు ఉపయోగిస్తా



**ప్రజాపక్షం/రామన్నపేట :** సర్పంచ్‌లకు ఇచ్చే జీతం తీసుకోనని బడికోసం ఉపయోగిస్తానని రామన్నపేట మండల రిధిలోని ఇంద్ర పాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ అన్నారు. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, వాలంటీర్ ని నియమించి సర్పంచ్ కివచ్చే జీతం నుండి వాలంటీర్‌కి రూ.5000 జీతంగా ఇస్తానని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఉండాలని సర్పంచ్ తమ పిల్లలను ప్రభుత్వపాఠశాలలో చేరుస్తున్నానని, గ్రామ ప్రజల సమ క్షంలో ప్రకటించారు.

## ఫ్యాడ్స్, పెన్నుల పంపిణీ

**ప్రజాపక్షం/చింతలపాలెం(మేళ్లచెరువు):** మేళ్లచెరువు మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంజిఎం పౌండేషన్ అధ్యక్షులు షేక్ సలీం, ఉపాధ్యక్షులు గోళ్ల సంగయ్య ల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదు వుతున్న విద్యార్థులకు ఫ్యాడ్లు, పెన్నులను మేళ్లచెరువు ఎస్ఐ పర మేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు వెంకటరెడ్డి, పౌండేషన్ సభ్యులు కోటేశ్వరరావు, షేక్ జానీ, మహిమూద్, రుద్రగాని శ్రీను పాల్గొన్నారు.





## ఉత్తమ వీఓఏగా పద్మ సంతోష్

**ప్రజాపక్షం/మోటకొండూర్** : గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లాలో పలు విభాగాల్లో ప్రజల కోసం సేవలు అందించే వారికి అందించే అవార్డు, పురస్కా రాలకు ముత్తి రెడ్డి గూడెంనకు చెందిన నూనెముంతల పద్మ సంతోష్ కు మహిళా సంఘాలలో మహిళల అభివృద్ధి లో మెరుగైన సలహాలు, అందిస్తున్నందుకు ఉత్తమ వివోఏగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా ఉత్తమ వివోఏ గా అవార్డు అందుకొని ప్రశంస పత్రం స్వీకరించారు.

## సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి

**ప్రజాపక్షం/ఆలేరు** : సబ్బండ వర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేసినప్పుడే, సమాజ నిర్మాణం పటిష్టంగా జరుగుతుందని, టీఎం కేజేఎఫ్, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మ ణ్ అన్నారు. ఆలేర్ పట్టణంలో సోమవారం టిఎంకె జేఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎలుగల కుమారస్వామి ఆధ్వర్యంలో కొత్త లక్ష్మ ణ్ జన్మదిన వేడుకలు, సంఘ సభ్యులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎం కేజీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాదె వెంకట్, స్థానికులు ఎలుగల ఆంజనేయులు, ఎలుగల వెంకటేష్, ఎలుగల స్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ పాఠశాలలో రిపబ్లిక్ డే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు అతిథులు బహుమతి ప్రదానం చేశారు. గ్రామం ఆదర్శ గ్రామం అని పాఠశాల ను కూడా ఇంకా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులు అంతా సహకారం అందించాలని పాఠశాల హెడ్ మాస్టర్ మధుబాబు మరియు సంగీత లక్ష్మి గారు పేర్కొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య

**ప్రజాపక్షం/రామన్నపేట** : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని వెల్లంకి సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం వెల్లంకి ఉన్నత పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యం నేర్పరచుకొని దాని సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ డాక్టర్లుగా ఎదిగి తల్లిదండ్రులకు గ్రామానికి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా తమ సొంత డబ్బులతో 340 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 50 రూపాయల విలువైన పెన్నుల సెట్టును బహుకరించారు.



# ఉద్యోగుల, సంక్షేమం, హక్కుల సాధన కోసం పోరాటం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఉద్యోగుల, సంక్షేమం, హక్కుల సాధనకు టిజివోఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డులోని ఎంజె పంక్షన్ హాల్‌లో సంఘం జిల్లా కమిటి అధ్యక్షులు భూపాల్ రెడ్డి, కార్యదర్శి భూక్య పాండునాయక్‌లు ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల హక్కుల సాధనకు జరిగే పోరాటంలో టిజివో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు బాధకరంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో పనులు చేయించుకోవాలే తప్ప ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. ఉద్యోగుల ఆత్మాభిమానం దెబ్బతినేలా వ్యవహరిస్తూ సంఘం తరుపున తమ కార్యచరణను



రూపొందిస్తామని, సిఎస్‌కు ఫిర్యాదు చేసేందుకు వెనకడుగు వేయమన్నారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉనికి లేకుండాపోయిని సంఘాన్ని 33 జిల్లాలో కమిటీలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేందర్, జిల్లా కోశాధికారి రవినాయక్, బట్టు గోపి, బి. రవి, మనోహర్, స్వప్న, జాన్‌పాషా, రాంబాబు, పద్మావతి, దేవభిక్షం, సంతోష్‌కుమార్, యాదగిరి, ఉదయ్‌కుమార్, మల్లేశం, శ్యాంసుందర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## మెడికవర్ ఆసుపత్రిలో ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఎముకలు, కీళ్ల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా గాంధి ఆసుపత్రి మెడికవర్ ఆసుపత్రి సికింద్రాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరాన్ని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో మెడికల్ ఆసుపత్రికి చెందిన సీనియర్ అర్థోపెడిక్ వైద్యుడు సతీష్‌కుమార్ నేతృత్వంలో ఆర్థోపెడిక్ వైద్య బృందం పాల్గొని మోకాలి నొప్పులు, వెన్ను నొప్పి, కీళ్ల నొప్పుల, అస్టియోఅర్థిటిస్ గాయాలు తదితర సమస్యలకు సంబంధించి సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సిఐ చేతుల మీదుగా మెడికవర్ ఆసుపత్రి వారి ఫ్యామిలి కార్డులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బండిమోహన్, గాంధీ ఆసుపత్రి మేనేజర్ కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఈడి టీవీలు బహుకరణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : మండలంలోని పిల్లాయపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పరిధిలో గల రెండు అంగన్వాడి కేంద్రాలకు 2వ వార్డు సభ్యురాలు బి రెడ్డి అలేఖ్య సందీప్ రెడ్డి,11వవార్డు సభ్యులు తోట శ్రీనివాస్ లు సోమవారం ఎల్ఈడి టీవీలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుమండ్ల మహాలక్ష్మి దానయ్య ఉప సర్పంచ్ బంధారపు లక్ష్మయ్యగౌడ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్య




దర్శి కొండమడుగు శ్రీనివాస్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బాణాల మంజుల మాధగోని శోభ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : గ్రామస్తులందరూ తమ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని భువనగిరి శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ సిహెచ్.రాజ్ కుమార్ తెలిపారు. భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం సంగెం గ్రామంలో నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు బిపి, షుగర్, న్యూరోపతి, బిఎండి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 200 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు ఉప సర్పంచ్ పొట్ట శ్రీను, వార్డు మెంబెర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నేడే బొట్టుగూడ పాఠశాల ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని ప్రకాశం బజార్ రోడ్‌లో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సౌజన్యంతో రూ.8 కోట్ల వ్యయంతో బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయి హంగులతో పూర్తి చేశారు.ఏడు పదుల సంవత్సరాలుగా సొంత భవనం లేని ఈపాఠశాలకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యాధునికంగా నిర్మాణం చేపట్టారు.గత డేబ్భై సంవత్సరాలుగా ఈపాఠశాలలో వేలాది మంది విద్యార్థులు చదువుకొని దేశ,విదేశాల్లో ఉన్నత హోదాల్లో ఉన్నారు.ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ స్కూల్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఔదార్యంతో సొంత భవనం కల నెరవేరింది.ఈపాఠశాలను మంగళవారం మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. స్కూల్ లో ఆడిటోరియం,ల్యాబ్ తోపాటు సుమారు 600 మంది విద్యార్థులు చదువుకునేలా నిర్మాణం చేపట్టారు.





## ఎన్ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డికి స్వాగతం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్ రెడ్డికి సోమరాజు గుడా అంతంపేట గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం ఫిబ్రవరి 22,23,24 తేదీలలో సోమరాజు గుడా అంతంపేట గ్రామంలో సోమేశ్వరాలయం జాతర సందర్భంగా అంతంపేట గ్రామానికి ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి సోమేశ్వర్ ఆలయంలో పూజలు నిర్వహించి రేపు జరగబోయే జాతరకు అన్ని సహాయ,సహకారాలు అందిస్తానని మాట ఇచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గార్లపాటి కృష్ణారెడ్డి.పోతిరెడ్డి రామిరెడ్డి గుడి చైర్మన్ మాడుగుల నవీన్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రతిభ అవార్డులు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ 108 సర్వీస్‌లో విధులు నిర్వహిస్తున్నటువంటి ఉద్యోగులకు ప్రజలకు అత్యవసర పరిస్థితులలో ఎటువంటి సమయంలోనైనా ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు ఉత్తమ అవార్డు గ్రహీతలుగా ఎన్నిక కావడం జరిగింది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సేవర్తి విశ్వం, పైలెట్ మహేందర్ రెడ్డి, పైలెట్ చిన్న కుమార్, పసుసంచార అంబులెన్స్ డాక్టర్ రజనీకి యాదాద్రి జిల్లా గౌరవనీయులు కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఉత్తమ అవార్డు గ్రహీతలుగా ఎన్నికైనందుకు యాదాద్రి జిల్లా డిఎంహెచ్వో మనోహర్, యాదాద్రి జిల్లా 108 ఇంచార్జి ధూపాటి మహేష్ కుమార్ ఉద్యోగులను అభినందించారు.

## విజేతలకు బహుమతులు



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కీ,శే,గంగుల పూలమ్మ శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన ముగ్గుల పోటీలను నిర్వహించి గణతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించుకొని వారికి బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది.మొదటి బహుమతి కట్ట సాత్విక కుమార్ 5016రూపాయలు,ద్వితీయ బహుమతి నోముల పల్లవి 3016/రూపాయలు, తృతీయ బహుమతి సుర్వి స్వప్న (సోని)1516/రూపాయలతో విజేతలుగా నిలిచినటువంటి వారికి గ్రామ ప్రథమ పౌరులు సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది.

## వాలీబాల్, క్రికెట్ కిట్ పంపిణీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని వెంకటాపురం గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్ ను గ్రామ యువతకు అందించారు. క్రీడలతోనే శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉదయ్ రెడ్డి, సెక్రటరీ మహేందర్,పాలక వర్గం, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట అగ్రో ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రికెట్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉపేందర్, బిక్షపతి, జనరల్ సెక్రటరీ అజంఅలీ, ఖలీల్ అహ్మద్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రలోని బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ మన్నే సింహాద్రి, కోశాధికారి మధుసూదన్, గుణగంటి రాములు, అంతటి రాములు, జిల్లేపల్లి శ్రీనివాస్, అంతటి జాని, వెన్న నరేష్‌రెడ్డి, అంతటి కృష్ణ, కేక్కిరేణి శేఖర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వివిధ రాజకీయ పార్టీలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.రిజిస్ట్రార్ ఆచార్య ఆల్వాల రవి జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులను అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రజాపక్షం/చండూరు :** మండలంలోని కొండాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై,విద్యార్థులకు స్వాతంత్యంపై సందేశాలను అందించారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** స్థానిక రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, ఎన్ సి సి క్యాడేట్స్ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/చండూరు:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆర్డీవో కార్యాలయంవద్ద ఆర్డీవో శ్రీదేవి,తాహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ రమాకాంత్ శర్మ,మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కమిషనర్ మల్లేశం,ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో యాదగిరి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో జెండావిష్కరణ



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు జెండా సంఘం అధ్యక్షులు కొండూరు ఆంజనేయులు గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని లింగయ్య గౌడ్, బంధారపు లింగస్వామి గౌడ్, ధనుంజయ గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, పబ్బు వెంకటరమణ గోదా రంజిత్ గౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని రాక్ హిల్స్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగానిర్వహించారు.కమిటీ అధ్యక్షులు సోమనబోయిన నరసింహాయాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.వేడుకలలో గౌరవ అధ్యక్షులు పక్కిరు వెంకటరెడ్డి,కోశాధికారి ఆంజనేయులు, కార్యదర్శి ప్రధానకార్యదర్శి కమిటీ సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల దగ్గర 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ ఉమేష్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు,ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో సెక్రటరీ లు జెండా విష్క





రణ కార్యక్రమంను చేపట్టారు.

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండలంలోని బొమ్మకల్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,బాలయ్య, రజిత,గణేష్,వంశీ,రమేష్ గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.







**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం నల్లగొండ పట్టణంలోని పోలీస్ పైరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగులను, సిబ్బందిని గుర్తించి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో పాటు ఎమ్మెల్సీ లు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ చరత్చంద్ర పవర్, అదుపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఉషోదయ విద్యాలయం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు.

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గణతంత్ర దినోత్సవాన్నిపురష్కరించుకుని మండల కేంద్రంలో గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తలసేమియా, సైకిల్ సెల్ సోసైటీ హైద్రాబాద్ వారి సహకారంతో గరిడేపల్లిలో గ్రామ పెద్దలు, యూత్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.





## తాజ్ పూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతోమంది అమర వీరుల ప్రాణాలను అర్పిస్తే ఈ స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినోత్సవం సందర్భంగా మనం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 49వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం మహా వైభవోపేతంగా భక్తి పారవశ్యంతో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కనుల పండువగా పండితులు నిర్వహించారు. కల్యాణ మహోత్సవం ఆద్యంతం కమనీయంగా రమణీయంగా జరిగింది. సర్వాంగ సుందరంగా అలంకించబడిన పూల వనాన్ని తలపించేలా కల్యాణ ప్రాంగణాన్ని విద్యుల్లతలతో తీర్చి దిద్దారు. నాయనానందకరంగా అంగరంగ వైభవంగా తాళ మేళ మృదంగ వాయిద్యాల మధ్య ఎదురుకోలు కార్యక్రమం జరిగింది. స్వామీ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు మంగళ సూత్రాలు, ముత్యాల తలంబ్రాలు దాతలు సమర్పించారు. బ్రహ్మోత్సవాలలో అతి ముఖ్యమైన ఈ ఆది దంపతుల పరిణయ వేడుకకు భారీ సంఖ్యలో ఎంతో భక్తి ప్రపత్తులతో కోలాహలంతో భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా పద్మ బ్రాహ్మణ పురోహితులు వేదమంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా జరిగిన ఈ కళ్యాణ క్రతువులో పండితులు ప్రతీ ఘట్టాన్ని విశ్లేషిస్తూ నిర్వహించారు. ఈ కళ్యాణంలో అధిక సంఖ్యలో కళ్యాణకర్తలు, భక్తులు, ప్రజలు వేలాది సంఖ్యలు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి మురిసిపోయారు.రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చన భక్తులూ కానుకలు సమర్పించారు. కళ్యాణం కంటే కళ్యాణానికి ముందు కుమారి బదుగు నికిత కూచిపూడి శాస్త్రీయ సంగీత నృత్యం అందరినీ అలరించింది. అనంతరం భజన కీర్తనలతో స్వామివారిని కీర్తించారు. నిర్వాహకులు శాశ్వత కల్యాణ కర్త దాతలకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, కోశాధికారి గుర్రం కృష్ణ, ధర్మకర్తలు వెంకటేశం కృష్ణ, చంద్రమౌళి, యతినందం, రామచంద్రం, నాగేష్, పాండు, బాలమణి, జయలక్ష్మి, పద్మావతి, శిరీష, చక్రాల నరసింహ, పుప్పాల నాగేశ్వర్, కళ్యాణ కర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

